మరొక ఛాన్సు

శ్రీమతి కొమలాదేవి

(గత ఆదివారం సంచిక తరువాయి)

నీలయకుమార్ కంపెనీ వినయాలు చూచుకుంటుంన్నారు. అప్పుడప్పుడు ద్రాంపీలను చూచి వస్తున్నాడు మామగార్ని పాపను చూచుకుంటూ ఇంటిదాద్యతను స్వీకరించి నిర్విరామంగా రోజులు వెళ్ళబుచ్చుతోంది అత. నీలయకుమార్ క్యాంపు వెళ్ళాడు.

పదిగంటలైంది. రోహణరాజు వచ్చినట్లు పనిపిల్ల చెప్పింది. ఆమె అతడినిరమ్మని చెప్పి పిల్లకుకాపీతెమ్మని చెప్పింది. రోహణరాజు వచ్చినమస్కరించి కుర్చీలోకూర్చున్నాడు.

"అమ్మా, గుంటూరులో మీనాన్నగార్ని బాగా ఎరుగుదును. క్షేమంగా ఉన్నారా! తల్లీ!"

"అ...క్షేమంగా ఉన్నారు. వచ్చే నెల వస్తారట. ప్రస్తుతంఢిల్లీలో ఉన్నారని మీకు తెలియదేమో"

"తెలీదమ్మా... బాబుగారు నాకు తండ్రిలాంటి వారు. మీ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరిని నేను నాఆప్తులుగా భావిస్తాను. ఈ సమయంలో అపారవలో నేను ఓ విషయం చెప్పటానికి వచ్చాను, అన్యథాభావించ కండి తల్లీ"

"చెప్పండి. నాకు అంతా తెలుసు నేనేమీ అనుకోను."

"ఈ రోజు తెల్లవారగానే ఆఫీసుకు వెళ్ళారు. బాబుగారు క్యాంపుకు వెళ్ళారని, ఎన్నో పనులున్నాయని త్వరగా వెళ్ళారు. కాళం తీసి కొన్ని పనులు చూసుకున్నాను. తరువాత ఒక్కొక్కరు రావటంతో అంతా చక్క చేయటానికి వెళ్ళాను. ప్రతి ఒక్కచోట అడ్రసు లేని మూసిని కవర్లు పెట్టి ఉన్నాయి. కూలర్‌దగ్గర- బల్లలమీద- మెషీన్లదగ్గర ఒకటి తీసి ఆత్రంగా చూచాను..... ఏంచెప్పగలను. వెంటనే అన్నీ తీసేశాను, వెనకే వెనకే తెచ్చేశాను కానీ అప్పటికే ఇద్దరు ముగ్గురు తీసిచూచినట్లున్నారు."

అత ఉత్తరం కోసం చేయి చాచింది.

"ఇలాంటిదేదో జరుగుతుందని- వారు- నేను ముందరే అనుకున్నామండీ. చిన్నబాబు అతణ్ణి ఏనిలొంది తీసేద్దామనుకున్నారు. కాని ఉద్యోగం పోతే అతను ఇంకెలాంటి దారుణ కృత్యాలు చేస్తాడోఅని భయంవేసిఊరుకున్నారు."

"అంతే మీరతను తెలిసినవాడిలా!" ఉత్తరాన్ని అందిస్తూ ఆశ్చర్యంగా అడిగాడు.

"తెలుసును. అంటే— అతడితో మాట్లాడిలేదు, ఎనిమిది సంవత్సరాల క్రితం ఇంటరు మూడు పాసాయి కలిసి చదివాము. అంతే. మళ్ళీ ఇప్పుడే చూస్తున్నాను. నాన్నగారు నన్ను మెడ్రాస్ కాలేజిలో జేర్పించారు. ఇలాంటి ఉత్తరాల గొడవే అప్పుడుకూడా. చిన్నదాన్ని పిలిచి మంచి తెలివితక్కువలో అబరి దాన్ని. అనాడు ధైర్యంచేసి అక్కడే చదవలేక పోయాను. కాని ఈనాడు వారి సహాయంతో ధైర్యంగా నిలబడి ఎదుర్కొనగలను."

అమె తపడులోంచి కాగితం బైటకి లాగింది.

కాని చదవకుండానే తిరిగి పెట్టేసింది.

"మీదగ్గరే ఉంచుకుని చిన్నబాబు గారు రాగానే ఇవ్వండి. మీకువిరోధమైనా అనుమానముందా?"

"లేదమ్మా, ఆ ఉత్తరం ఇంగ్లీషులో వైపు చేసి ఉంది. లోపలి తప్పులు. సంతకంగాని ఏమీలేదు. అకాశరామన్న ఉత్తరం అనుకోండి."

"అతడే రాశాడన్న నమ్మకమేమిటి. నేను కాదంటే మనమేంచెయ్యలేమే!"

"అతడెవరమ్మా?"

అమె నవ్వి ఊరుకుంది.

అమ్మాయి ఎవరో తెలియక పోయి. మనసు మారి బాగుపడితే మంచిదే. ఉద్యోగం పోతే మీకే తెలుస్తుంది."

రోహణరాజు "మంచిదమ్మా, వస్తాను." అని నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఏమిటో అలోచిస్తూ కూర్చుంది. కొంత సేపటికి అనుసరించి ఎలిపిన మార్గం స్పష్టమైయింది.

కర్తవ్యపరుని అలవాత అతడి అనుమతి తీసుకుంది.

ఒక రోజు సరిగ్గా పదకొండు గంటలకు వాహనం తీసుకొని రిక్షాలోబయలుదేరింది. అడ్రసు ప్రకారం నుద్బారావు ఇల్లు కనుక్కోవడం కష్టమే అయినా రిక్షావాడు నాలుగు ఐదుసార్లు నోరు తీసుకుని తృప్తిగా వెళ్ళిపోయాడు.

పాపను తీసుకుని అలపుతట్టింది. ఎవరో తలుపు తీశారు. అమెకు దాదాపు అనవసరమే ఇంటుంది.

"లోపలికిరావచ్చునా అండీ?" అంది.

అమె ప్రశ్నార్థకంగాచూస్తూ తప్పక రండి" అంది.

లోపల రెండు తుర్పేలు మాత్రమే ఉన్నాయి. మంచాలురెండు. ఒకచిన్న చెక్క టీపాయ ఉన్నాయి. ప్రక్కగదిలోంచి గుసక శబ్దం వినవస్తోంది.

బయాన అదింటు గదుల వాటా కాబోలు. అనుకున్నవరందాలు ఏంట చేస్తున్న చిహ్నాలు కనిపిస్తున్నాయి.

"నాపేరు అత. చదువుకుంటున్నవంటే, మనదేశంలో మామూలు కుటుంబాలలో పెళ్ళి ఎలా జరుగుతుందో మీకు తెలుసు అమ్మా."

"మగాళ్ళ తోబుట్టువులు పిరికుంచి ఏమైన ఆశిస్తారా"

"మాఅత్తగారు పోయాక అన్నీ అగిపోయాయి. ఆరోజుల్లో అత్తమామల మధ్యలో ఒకరు రావటం పెట్టిపోతలు సరిగా జరుగలేదని పోట్లాడుకుంటూ ఉంటే బాల క్కుంగిపోయి మరీ సరాసరి వాదిగా తయారయ్యాడు"

"ఇప్పుడే పిలేపన్న మాట"

"లేదు కాని అన్నలు అలి దండ్రులను సరిగా చూచుకోక పుడ్గురికే ఏం పాడు. మీతో పోట్లాడుతున్నారు. చివరికి తలి దండ్రులను తానే సాకుతానని తన దగ్గరే పెట్టుకున్నాడు. ఈనాటికి తండ్రి గారంటే ఎంతో ప్రేమ"

"వారికేమైనాపై అపాయముందా?"

"లేదు. కానీ ఈఇల్లు నాపేర నాన్న కొనిఇచ్చారు. అవతలివాటాకు తొందరై వస్తారు. అదే మా పై అపాయం"

"మీకు పనిచేయటం ఇష్టంలేదా? ఏం చదివారు?"

"ఏ యు. పిహెచ్‌డి చేశాను. నేనుఇల్లు కదిలి డైటిక్షెన్లటం ఇష్టంలేదు."

"తండ్రిగారు మంచం పట్టారని పిలిచినా కాంతంగా ఉంటారా! ఇంకా అతిగా ఇలాంటివి ఊహించుకొని-చాదపడి-అసంతృప్తితో ఎక్కడ మతి పోగొట్టు పంటారో అని భయపడి పోతుంటాను."

"ఈమధ్య అటువంటి చిహ్నాలేమైనా కనిపించాయా" సానుభూతి ధ్వనించేట్టు అడిగింది.

"పోతే రాత్రుల, తన లో ఏ శక్తి సామర్థ్యాలను ఎటువ గుర్తించటంలేదని ఆర్థిస్తున్నారు. అని యు ఆ మా ని- అతడిదగ్గర పాసివున్న తమవాళ్ళ కూడ తనను ప్రేమ పిస్ రాలేదని రాసుకున్నాడు. తన ఈ పూర్వ పుండాక పరిస్థితికి కారణం అని యాతనాసిదార్య అంటాడు. తనను ఎక్కడికైనా తరిలి చేయమంటారు. ఇది స్వంతఇల్లు-ఎక్కడికైన వెళ్తే మారేట్టు తట్టుకోలేము"

"పోనీ...పిచ్చివుసరదాగా ఉండేవారా?"

"లేదు. స్వతహాగా కలుపుగోరు తనం లేదు వెళ్తే సినిమాకు వెళ్తాడు. అతి ఈమధ్య లేదు"

"ఆరికంగా చాలకష్టాలుంటాయా?"

"ఇప్పుడులేదు. తొబుట్టువులు రావటం తగ్గింది కదా"

"పిల్లల్ని ప్రేమగా చూచుకుంటారా?"

"ఏదో ఏడుకరిస్తాడు. అడుకోవ గించుకోడు-ఇబ్బందుగా చేయడు. కాళ్ళకర్థం పట్తే కాసేపు ఎత్తుకుంటారా" అ తరువాత అత పురికొన్ని మామూలు ప్రశ్నలు వేసింది. చివరకు ఇంకా అంది "ఇలాంటి సమయం చేకరణకోసం ఒక అపద వచ్చిందన్న విషయం మీ వారికి చెప్పకండి. హానికరంగా బాధ పడ్తారు."

అమె నవ్వింది "చెబితే ఏమైనా ఉందా? నన్న చేతికాని వాడిక్రింద జమచేశావు...అంటూ అన్నతాను తిట్టుకుని బాధపడిపోతాడు."

ఇల్లు చేరిన తరువాత భర్తకు అన్నివివరాలు చెప్పింది. అతడు బాల సేపు ఆలోచించాడు "ఇదొక మెంటల్ కేసు. ఇన్‌సిస్ట్-అడుపులో పెట్టుకునే శక్తిమధ్య సమతుల్యం లేక పోవటమే దీనికి కారణం. ఆ రోజుల్లోనే ప్రిన్సిపాల్ వెళ్ళగొట్టిఉంటే విద్యలో ఎత్తలో ఉండేవాడు. అనపై తనకే జాలి-సరాసరి వాదంలో ఉంటూ తన ఈ స్థితికి కారణం నువ్వు అన్నభావన అతడిలో పాతుకు పోయింది. అందుకే ఈమాటు నిన్ను చూడగానే అలాంటి 'రోల్'లు రాని పడేశాడు. సైకియాట్రిస్ట్ దగ్గరకు పంపాలి. కాని ఎవరుఎలా తీసుకోళ్ళగలరు? వీ...కొందరి జీవితాలు ఎందుకోసరకే మార్గంలో ఉన్న వక్రమార్గం లోకి మలచు కుంటారు. ఏంచేద్దాం? అతడి చర్యలను బట్టి ఏదో ఒకటి రాస్తాడు. మళ్ళీ గొడలమీద రాయగలడు. ఏంచేద్దాం?"

"అతడికి పరికొంచెం పెద్ద జీతం ఇస్తే!"

"లాభంలేదు అతా - అస్థానంలోకి రాగానే అంతా మర్చిపోతాడనుకోకు. తరిగి అదే అసంతృప్తి-అదే-నత్వాపిటీ అదే పెసిమిజం-అవ అజ్ఞ కల్గుగ కిస్తాయి. ఇటువంటివారిని అలా వదిలి వెయ్యటమే మంచిది. చాలానమ్మకంగా శ్రద్ధగా పనిచేస్తాడని పోమరాజు చెప్తాడు. ఏంచేద్దాం?"

"నాకొక ఆలోచన తట్టింది. మన ఏలూరు బ్రాంచికి బ్రాన్స్‌ఫర్ చేసి ఇంటి అడ్రెసు ఎలాగున్ను ఇప్పుడిక

(మిగతా IV పేజీలో)

జరిగిన కథ

నీలయకుమార్ తన అర్ధాంగి అతతోపాటు నీలయవాడకువెళ్లి అన ఇంజనీరింగ్ కంపెనీ నిర్వహణకు పూనుకుంటాడు. నాతఉద్యోగి పోమరాజు తన్నిన ఉద్యోగిలతోపాటు స్ట్రైకింగ్ సుబ్రావు పరిచయం చేశాడు. అతను. ఈ సుబ్రావు తన ఒకనాటి సహాయ యిను సుబ్బారావని గుర్తుకువస్తుంది. అతను చేసిన అల్లరి జ్ఞాపకం వస్తుంది. అతను అంధోళన కిత్తి తెలుసుకుని "అతణ్ణే పనిలోంచితీసేస్తేవాలా" అంటాడు అత పడుతుంది.

ఆధునికయుగంలో అర్థంమారిన పదాలు, పదబంధాలు

-సేనాపతి భాష్యకౌచార్య-

కాలం మారినకొద్దీ పదాల, పదబంధాల అర్థాలు మారుతాయి. ఇది తెలుగులో మరీ విశదంగా పుడేమోనని తోస్తుంది అర్థాలు మారడానికి వ్యంగ్యం మర్యాద చాలా తోడ్పడుతుంది

ఏవి రాష్ట్రార్థం-వాచ్యార్థం ఒకటై పుండగా దానికి వ్యతిరేకార్థమో లేదా ఇతరార్థమో వచ్చేటట్టు మార్చడం వ్యంగ్యమంటాం

అయితే ప్రాచీన కాలంకన్న అర్వాచీన యుగంలో ఈ వ్యంగ్యార్థానికి ప్రాధాన్యం హెచ్చింది. వ్యవహారంలో కోపాలు సంబంధాలలో భయపడ్డాలు ప్రదర్శించే సందర్భాలలో. హాస్యానందం మిళితమై ఏదల అర్థం మారడం సహజం. తెలుగులో ఇట్లా వ్యంగ్యంలో "అర్థంమారిన పదాలు" కొల్లలుగా మన వ్యవహారంలో స్థిరపడి వున్నవి. ఇట్టి అర్థం మారిన పదాలను పరిశీలించి[illegible] మనకు నవ్వుపుడు

తుంది. అవివాచ్యార్థంలో [illegible] భావం-వ్యంగ్యార్థంలో హాస్యభావం కల్పిస్తుంటవి

గురువు ఈ పదం పూర్వం గౌరవ ప్రతిపత్తులుగల్గి వుండేది కైకిక వాచిక పోరకుని పట్ల గురుశబ్దం వస్తుంటేది.

ఈ శబ్దం చాలా ఉదాత్తమైంది- 'గు'పట్టిస్తుంది కారకస్యాత్-'రు' పట్టిస్తున్నివారకః-గురు శబ్దంలోని 'గు' అనే అక్షరానికి అంధకారమని. 'రు' అనే అక్షరానికి అందకారం నివారం చేద అని అర్థం. అనగా అజ్ఞానంధ కారం పారద్రోలువాడే "గురువు" అని భావం.

ఈ రోజుల్లో ఈ శబ్దానికి అర్థం మారింది విద్యార్థులు అల్లరి చిల్లర పనులు చేస్తూ రోడ్డు వెంట తిరిగేవారు తమకన్న కొంచెం అంగబలం, అర్థబలం. తెలివితేటలు కలిగినవారిని నంటో పింపడానికి "గురు" శబ్దాన్ని నేడు ప్రయోగిస్తున్నారు. చిల్లపట్టి ఇతరులను ఏడిపించేవారికి. ఇతరులకు లొపిలు పెట్టేవారికి "గురు" అనే శబ్దం ఈనాడు వ్యాప్తమైనదనవచ్చు.

నీరు త్రాగించడం అనే పదబంధం చూడండి. ఇది ఎండాకాలంలో గాని మరొక్కప్పుడు దాహంవేసిన వారికి నీరు త్రాగించడం పుణ్య ప్రదమనే భావంతో ఉదాత్తమైన అర్థంతో ఉండేది. ఈనాడు దీనిఅర్థం పూర్తిగా మారినది. కేవలం ఇతరులను కష్టపెట్టడం, పీడించడం అనే భావంలో దీనిని బహుళంగా ఉపయోగిస్తున్నారు.

గుణం చెప్పడం-ఈ పదబంధం పూర్వార్థం చాలాగొప్పదైనది. పెద్దవారు పిల్లలకు విద్యాబుద్ధులు, నీతినియమాలు చెప్పడంలో ఉపయోగించేవారు. ఈనాడు పోట్లాటలో నాలుగుతన్ని బలహీనులను చేయడంలో ఉపయోగిస్తున్నారు. అంటే మంచి మార్గాన కాకుండా ఇతర మార్గాల ద్వారానే బుద్ధి చెప్పడాన్ని గుణం చెప్పడం గుణపాఠం నేర్పడం అంటున్నారు.

దుమ్ముదులుపడం-అనే పదబంధం పూర్వం పండుగలమందు ఇండ్లలోని బూజును, దుమ్ము ధూళినిలేనిని శుభ్రం చేయడం అనే సందర్భాల్లో ఉపయోగించే వాడు. వ్యంగ్యంగానేని. అర్థం ఈ యుగంలో మారిపోయినది. ఈ రోజుల్లో తన్నడం. కొట్టడం అనేదానికి దుమ్ము దులుపడం అంటున్నారు. ఉదాహరణకు "నేడు బజార్లో అ కొంపెవాని దుమ్ముదులిపేశాడు" అంటే బుద్ధి వచ్చేట్టుగా బాగా కొట్టాడు అనే భావం స్పష్టపడుతుంది కదా!

"నిద్దరపనులు" అనేది పూర్వం తరిలోను. సంఘంలోని పనోపయోగార్థులకు ఇంటలకు పనిహాలనిచ్చి సహాయంచేసే వారికి, గ్రామస్థుల పెళ్ళిపనులు తర్వ్రాసేవారికి, పనివాళ్ళకు ఇచ్చేవి. ఈ పదాలంలో పెద్దమనుషులంటే సంఘ ప్రముఖులు, గ్రామస్థులను రోజుకు తనేవారు. ఇతరులను అవకారం చేయ డానికి పుట్రలు పన్నేవారు. పదవీ వ్యామోహపరులై - నాయకులుగా, దేశ సేవకులుగా చెలామణి అయ్యేవారు. దీని అర్థం వ్యంగ్యంలో ఎంత వికారమైనదో చూడండి

చెక్కడం ఈ పదం పద్రంగులు వృత్తులో, శిల్పకారులవృత్తిలో ఉపయోగించే పదం. ఈ సమయ అర్థం వ్యవహారంలో ఎట్లు సమర్థార్థంలో ప్రయోగించేదోగాని ఉద్యోగులు కార్యాలయాల సమయంలో ఆవ నిష్ఠుక్త దర్శాన్ని నిర్వర్తించక నిర్లక్ష్యతనుయం తప్పు ముందే వెళ్ళిపోవడానికి దూరమయింది. ఉదాహరణకు-"అ వర్కు అప్పుడే అపీసు నుండి చెక్కేశాడు రోయ్.

పూజ-అనే పదాన్ని పరిశీలించండి. దీని భావం ఎంతగొప్పదో! ఇప్పుడెంత దిగజార్చగా మారింది! పూజఅనేదాన్ని దేవునికి అర్చించడం. గురువులకుఅతిథులకు మిచ్చి గౌరవించడం అనే సందర్భాలలో వాడేవారు. ఈ కాలంలో కేవలం అన్నడం, కొట్టడం అనేభావంలో వాడుతున్నారు.

మరొక అర్థం మారిన వాక్యాన్ని చూడండి. దీని అర్థం మనకు నవ్వు కలిగిస్తుంది - "అయ్యా! ఇవి చేతులు కావు." కిమిషణలోనూ లేదా ఏదైన కార్యార్థిమై ప్రతిమాటలోనూ ఒక వ్యక్తి ఎదుటి వ్యక్తి రెండు చేతులు పట్టుకొని ఈ మాటనంటాడు. అయితే ఎదుటి వ్యక్తికి సహాయం రెండుకాళ్లున్నప్పుడు ఈ రెండు చేతులను తాకి "చేతులుకావు" అని అన్నప్పుడు అవి "కాళ్ళు" అనే అర్థం వస్తుంది గదా!- మరి నాలుగు కాళ్లనున్నప్పుడు ఆ వ్యక్తి ఏమైనట్లు? దీనికి ఎంతటి అర్థం వచ్చింతో చూడండి!

ఎదుటివాడు ఇచ్చిన సలహా నచ్చనప్పుడు. అసలహా పాటించడం వల్ల తనకు నష్టం కలుగుతుంది అని తోచినప్పుడు "అయ్యా! మీకు, మీసలహాకు ఒక నమస్కారం" అంటాడు. ఈ నమస్కారం భక్తిగౌరవాలతో చేసినది కాదు. ఈ సందర్భాన దీని అర్థమేమిటు ఇప్పుడు సలహా ఇచ్చిన వ్యక్తితో-తెగ దెంపులనే భావం.

శిష్టుల వ్యవహారంలో అపీసులు ఇప్పుడాన్ని "మంగళాశాసనం చేయడం అంటారు. ఈనాడు కేవలం తిట్టడాన్నే మంగళాశాసనంచేయడమనిఅంటున్నారు

సుపుత్రుడు కులానికి పరశాసికి మంచిపేరుతెచ్చే ప్రవర్తన గల్గినవానిని సుపుత్రుడు అనేవాడు. ఈనాడు కుల నాశనుడు, [illegible] వాడిని వ్యంగ్యంగా ఈ పదంతో పిలుస్తున్నారు. వ్యంగ్యంలో దీని అర్థ మెట్లు వ్యతిరిక్తమైనదో చూడండి ఉదాహరణకు-"ఏమయ్యా! [illegible] కొడుకు మంచిగా చదివడంలేదట. చెడుతిరుగుళ్లు తిరుగుతున్నాడట! సుపుత్రుడు పుట్టాడయ్యా మీకు".

అనుగ్రహం నేడీ పదానికి అర్థం సంపూర్ణంగా వ్యతిరిక్తమైనది. ఉదాహరణకు-"అయ్యా! మమ్మల్నిబొత్తిగా చూడడంలేదు మామీద అనుగ్రహంలేని దైనట్టున్నారు.అంటే"కోపం"అన్నట్టైనదని భావం అగ్రహానికి, అనుగ్రహానికి భేదం తెలియనందున కలిగిన అపవ్యవహారమిది.

కొందరు ఇండ్లలోనో బజారులోనో సంభాషణ జరిపిన పిదప "అయ్యా! మరివస్తా" అంటువెళ్ళిపోతారు "పోతాను" అని అనగానేమో భావంలో "వస్తా" అని చెప్పినప్పుడు అర్థం మారడమేగాక అసభ్యమారిన దోషంకూడావస్తున్నట్టిది

ఒకడు ఎదుటివాడు తనకు నష్టం చేసినప్పుడు మనోధైర్యం పొంది వాడితో అయ్యా! బాగా చెప్పు-ఇబ్బందిపెట్టి నాడు. "అంటాడు. ఈ సందర్భాన "ఉపకారం" పదం వ్యతిరేకార్థకమైనది "నష్టాలు చేయడం అంటే నాటకాల్లో కాదు. మాటిమాటికి వినాలి. ప్రవర్తన మార్పుకు సమయానుకూలంగా ఇవ

త్రిపుండ్ర గ్రహణం పట్టడం పూర్వం చంద్ర గ్రహణాలు అశుభం కాదు- ఉన్న వస్తువులు అయిపోయినప్పుడు "గ్రహణం పట్టింది" అని వ్యంగ్యంగా అంటాడు. ఉదాహరణకు- "బియ్యం డబ్బాను గ్రహణం పట్టింది.

అన్న మన తొబుట్టువులలో మగ వారిని. పెద్దవారిఅన్న అనిఅంటాము కాని ఈ రోజుల్లో ఒక తెలివితక్కువ వాడు కనుపించినప్పుడు కొంచెం తెలివి తక్కువవాడ ఇంకొకనిని తలచుకొని "ఒరేయ్! వీడు పలానా వానికి అన్న లాగా కనబడుతున్నాడురా" అంటాడు. (అంటే వానికన్నవీడు ఎక్కువ తెలివి తక్కువవాడన్న భావం).

నవ్వాడు-సంసారబంధనాలు త్రెంచుకొని, కావాలు పస్త్రాలు కట్టుకొని, ఎక్కడెక్కడ భిక్షమెత్తుకుని తిరిగేవాడు సన్యాసి. కాని ప్రస్తుతం నీవు భావం మారి కేవలం ఏమీచేతగాని పద్దమ్మలాంటి వారికి వస్త్రాన్నిస్తుంది. ఉదాహరణకు :- ఉపాధ్యాయుడు- విద్యార్థితో "ఒరేయ్! నీకు తెలుగులోపాఠాలు, ఇంగ్లీషు అంతకంటె లేదు. లెక్కలు నువ్వు-ఏమీ చేతగాదు-పట్టి సన్యాసివిరా ఎలుకు పనికిరావు పో!" అంటాడు. ఏమీచేతగానివాడే సన్యాసన్న మాట.

కైంకర్యం అంటే పూర్వందేవుని సేవ, పెద్దలసేవ కింకరుని భావమన్న మాట. ఈ రోజులలో కైంకర్యమంటే దొంగతనం చేయడమనే అపార్థం నిర్వర్తించి. [illegible] ఒక గాలి పుంది.

తుదముంగ్రియాన్యాస గాన్న వస్త్ర భక్షుడు. అయన దారిదోపిడీలు చేసి తినువ్యాపార కైంకర్యంచేసేవాడిని. తుదముంగ్రియాన్యాస చేసిన భాగవత కైంకర్యానికి క్రమంగా దొంగతన మనే అర్థం వచ్చింది. భాగవత సేవ అనే అర్థం కాస్త పోయి.

ఇలా అర్థంమారిన పదాలు పద బంధాలు మన తెలుగుభాషలోనే గాదు, ఇతర భాషల్లోకూడా ఉన్నాయి. మచ్చు నకు ఒకటి రెండు.

ఉమ్మడా-ఇది ఉర్దూపదం. ఇది పదార్థాల పద్దులలో అన్ని వస్తువులలో కలిసి పోయే గరిసె వంటి సాధనమన్న ఈ రోజుల్లో అందరికి హారతులుపట్టి, మీ ముందు చేస్తూ, ఎవరి ఎదుటవారికి అగినట్లు పట్లాడే వారిని "ఉమ్మడా" అని అంటున్నారు.

రిజర్వుస్టాంపు- ఇది దేనినైన సూచించే రిజర్వు మీ ద్ర. ముద్ర లేయడమంటే పనయాన్ని గ్రాండ్‌గా పబ్లు కోవడమన్నమాట. ఇలా చేసే వారిని రిజర్వుస్టాంపు అని వ్యవహరిస్తున్నారు. సంఘాల అధ్యక్షులను. క్రింది ఉద్యోగులు ఎట్లాచెప్తే అట్లాచేసే అధికారులను-ఇప్పుడు రిజర్వుస్టాంపు అంటున్నారు.

ఒక ఆఫీసులో ఒకగుమస్తా బంగ్రోతుచు పిలిచి రిజర్వుస్టాంపు తెమ్మంటాడు. బంగ్రోతు వెళ్ళి ఆ ఆఫీసు మేనేజరును పిలుచుకొనివస్తాడు. ఇదిజరిగినసంఘటన

అంటే ఆ ఆఫీసులో మేనేజరును అందరూ "రిజర్వుస్టాంపు" అని పిలుస్తారన్నమాట విహస్యం.

ఇలా అర్థంమారిన పదాలను కొన్ని ఇలా మన నిత్యజీవితంలో వింటూనే ఉన్నాము. వ్యంగ్యపై భావంతో అర్థం మారిన భాష. మనల హృదయాలకు ఆనందం అందిస్తుంది.

వేసవి వైరాగ్యం

రైలుబండి కైలుబండిలా సాగుతోంది
ఇంతలాలం ప్రయాణం చింతల దక్షిణాయనం
గాలి వేగము హోరు, రైలు చక్రాల గమనం పోరు
ప్రశ్నలనే కూర్చున్న గాంధారి పిల్లల లోరు
నా నోరు నొక్కింది. మెదడు విరాళ చిక్కుల్లో క్రుక్కింది

బయట భరించరాని ఎండవేడి సెగపొగలు
లోన జనం నండడి లాపిడి చెమటల వాసనలు
గమ్యం ఎప్పుడు వస్తుంది? బాబూ!

ఈ ఆగమ్యం ఎప్పుడు పోతుంది?
చల్లని కొండల మలయానిల
అనుభవానికై ప్రభవించిన నా యాత్ర
మధ్యేమార్గంలో మతి చెడగొట్టి
జయప్రదమైన తిరోగమం చేయించవద్దు!

జనం లేని అరుబయలు
చూపిస్తుంది. గాలి హోరులు
ప్రవరాఖ్యుడు రాయకున్న కాలిలేనవలలా
ఏనుబుసా గాలిలో ఎగిరే మందుబొరికిత
వేసవిలో నిత్యం
చల్లగాలిలో తేలుతూ
చల్లని నీరాలు త్రాగుతూ
హాయి శ్వాసలు పీల్చుతూ
భోగ మానిలా గగనంలో
పసందైన తపస్సు
చేసుకోవాలని వుంది

— పోతుకూచి సాంబశివరాపు



'పులిలకోసం'లో కాంచన

సామాజిక ప్రయోజనాలకు అనువుగా చిత్రనిర్మాణం

సినిమాలలో హింస, జూదపు క్రూరత్వం, అసభ్యత, అశ్లీలత లేకుండా చేయాలన్న ప్రజలలో సాంస్కృతిక నైతిక విలువలు పెంపొందించడానికి అతి శక్తివంతమైన ప్రచారసాధనమైన సినిమాలు కృషి చేయాలని తమిళ రాష్ట్ర గవర్నర్ ప్రభుదాస్ పట్వారీ హితవుచెప్పారు.

మద్రాస్‌లో గత ఆదివారం సినీహెరాల్డ్ డిక్షనరీ బహుమతి ప్రదానోత్సవసభలో మాట్లాడుతూ ఆయన పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక దురాచారాలవంటి సమస్యలపై ప్రజలకు సినిమాలు మార్గదర్శకం కావాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన హిందీ నటుడు దిలీప్‌కుమార్, బహుమతి ప్రదాత ఎస్. టి. రామారావు మాట్లాడుతూ సినీ పరిశ్రమలను పన్నుల భారంతో పిల్చి పిండి చేయక పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో అవగాహన చేసుకొని సమాజ ప్రయోజనానికి అనువుగా సినిమా పరిశ్రమను తీర్చి దిద్దడానికి తోడ్పడాలన్నారు.

సినీహెరాల్డ్ పత్రిక ఎడిటర్ తాళూరు హరిప్రసాద్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు టి. సుబ్బరామిరెడ్డి కూడా ప్రసంగించారు.

* * *

భలే అల్లుడు

వి. చంద్రశేఖర్‌రెడ్డి దర్శకత్వంలో కృష్ణంరాజు, శారద ముఖ్యమైన జంటగా ప్రసన్నా మూవీస్ వారి "భలే అల్లుడు" ముస్తాబవుతున్నారు.

మహా శక్తిశాలిగా రావుగోపాలరావు యిందులో ప్రత్యేక భూమికను పోషిస్తున్నారట.

పద్మప్రియ, జయలక్ష్మి, తల్లూరు లింగయ్య, మాడా, చంద్రమోహన్ నటిస్తున్నారు. రవన గొల్లపూడి సంగీతం కె. వి. రాఘవులు, నిర్మాతలు కె. విశ్వేశ్వరరావు, కె. ఎస్. చౌదరి

జీవన తీరాలు త్వరలో విడుదల

మూడుతరాల వారి "జీవనతీరాలు" చిత్రానికి జి. వి. శేఖర్ మొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్నారు.

ఇందులో విద్వన్మణి శివాజీగణేశన్ ఒక ముఖ్య పాత్రను పోషించడం విశేషం. కృష్ణంరాజు, వాణిశ్రీ, జయసుధ, నిర్మల, ముఖ్య భూమికలు పరిస్తున్నారు.

నిర్మాత వి. గోపాలకృష్ణ; సంగీతం చక్రవర్తి, ఛాయాగ్రహణం వి. ఎస్. ఆర్. స్వామి

మే నెలాఖరిలోగా ఈ చిత్రం విడుదలకు సిద్ధ మవుతున్నది.

* * *

ప్రేమలేఖలు విడుదలకు సిద్ధం

యువనిపుణుడి ప్రేమలేఖలను నిర్మాత వి. మధుసూదనరావు చలనచిత్రంగా చిత్రీకరించారు. ఈ చిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు.

మురళీమోహన్, అనంతనాగ్, జగ్గయ్య, గిరిబాబు, జివి. జయసుధ ప్రధాన పాత్రలను పోషించారు.

సంగీతాన్ని సత్యం నిర్వహించారు. నవయుగ ద్వారా విడుదలకు ఎదురుచూస్తున్నది.

* * *

'సమాధి'లో శోభన్ ద్విపాత్రాభినయం

అక్కినేని కంబైన్స్ అభినేతలు చక్రధారి చిత్రం తర్వాత మరో చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. హిందీ చిత్ర రంగంలో సంచలనం కలిగించిన సమాధి చిత్రం ఆధారంగా నిర్మించనున్నారు. ధర్మేంద్ర ధరించిన పాత్రను శోభన్‌బాబు పోషిస్తారు.

శ్రీ నాగేశ్వరరావుగారి కాల్‌షీట్లు తీరక బాబుకు వలన అక్టోబర్ నుంచి ఆయన కాల్‌షీట్లు ఇవ్వడం వలన ఈ మధ్య కాలంలో మరో చిత్రాన్ని నిర్మించాలనే తలంపుతోనే ఈ చిత్రాన్ని నిర్మించ మన్నట్లు నిర్మాత శ్రీమతి అనురాధాదేవి అన్నారు.

శోభన్‌బాబు ద్విపాత్రాభినయంవహించే ఈ చిత్రానికి నాయిక పాత్రను జయచిత్ర పరిస్తారు. ఇతరనటీనటులనుసాంకేతికులను ఎన్నుకుని త్వరలో షూటింగ్ ప్రారంభించనున్నారు.

హిందీ చిత్రాలను తెలుగులో దర్శకత్వం వహించి శెభాష్ అనిపించుకుంటున్న ప్రముఖ దర్శకుడు ఎస్. డి. లాల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

-నారాయణశర్మ

చిత్రభూమి

హైదరాబాద్‌లో సెన్సార్ బోర్డు ఏర్పాటుకు అద్వానీ తిరస్కృతి

దేశంలోని వివిధ ప్రాంతాలలో అన్ని పర్యాటన పూర్తయిన తరువాతనే చలన చిత్ర పరిశ్రమవిస్తృతికి దోహదపడేలా చర్యలేమిటో నిర్ణయించగలమని కేంద్ర సమాచార మంత్రి ఎల్. కె. అద్వానీ కలకత్తాలో చెప్పారు.

సినీ పరిశ్రమ సమస్యలను స్వయంగా అధ్యయనం చేయడానికై బొంబాయి, మద్రాస్ నగరాలను సందర్శించిన అద్వానీ శుక్రవారం కలకత్తా వచ్చారు. శనివారంనాడు కూడా కలకత్తాలో ఉండి సినీ పరిశ్రమ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

గతవారం ఆయన మద్రాసు సందర్శించినప్పుడు దక్షిణ భారత సినీ పరిశ్రమల సమాఖ్య సినీనిర్మాతల గిల్డ్ సమర్పించిన విజ్ఞాపన పత్రాలను స్వీకరించి, ఆ రెండు సంస్థల సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. సెన్సార్ పద్ధతి హర్షణీయ తీసివేయడం సాధ్యంకాదని, అయితే ఇబ్బందికరంగా ఉన్న కొన్ని నిబంధనలను సవరించడానికి చర్యలు గైకొంటామని ఆయన చెప్పారు.

తెలుగు సినిమాలకోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెన్సార్‌బోర్డు ఏర్పాటు చేయడం సాధ్యంకాదని, చిత్రీకరణలో సాలీనా తయారయ్యే 250 సినిమాలలో రెండువందలు మద్రాస్‌లోనే తయారవుతున్నాయని అద్వానీ అన్నారు.

సినీ పరిశ్రమలో పనిచేసేవారి సంక్షేమానికి చర్యలు గైకొనాలని అడిగిన నిర్మాతలకు సలహా ఇచ్చారు.

పరిశ్రమ విస్తృత ప్రయోజనం ఉంచుకున్న విధ్యాసానికి తగినట్టుగా నిర్మాతలు వ్యవహరించాలని, సమాజం నిస్సి దాదృతతో చిత్రాలు నిర్మించాలని కూడా అయన సలహా ఇచ్చారు.

* * *

సలీంగా బాలకృష్ణ

ఎన్. టి. ఆర్ దర్శకత్వంలో "అనర్కలి" చిత్రానికి సలీమ్‌గా బాలకృష్ణను, అనార్కలిగా దీపను ఎన్నుకున్నారు.

భారీగా నిర్మించే ఈ చిత్రంలో రాజారావు అక్బర్‌పాత్ర ధరిస్తున్నారు.

సంగీతదర్శకత్వం సి. రామచంద్ర. ఇందులో పాటలు మహమ్మద్‌రఫీ పాడతారని తెలుస్తున్నది.

'మంచిని పెంచాలి'లో ఛాయాదేవి

అమర దీపం

గోపీకృష్ణ మూవీస్ మూడవ చిత్రంగా కృష్ణంరాజు "అమరదీపం" నిర్మిస్తున్నారు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహిస్తున్నారు.

అందాల నటి జయప్రద నాయికగా నటిస్తున్నారు. సత్యం సంగీతాన్ని అందిస్తున్నారు. ఛాయాగ్రహణం వి. ఎస్. ఆర్. స్వామి నిర్వహిస్తున్నారు.

కృష్ణంరాజు, మురళీమోహన్, ప్రభాకర రెడ్డి, నారాయణరావు, జయసుధ, జయమాలిని ముఖ్యపాత్రలు పరిస్తున్నారు.

జగజ్జనని ప్రొడక్షన్స్ "మంచిని పెంచాలి"

"మంచితనము లేక మానవతలేదు
మంచి మనసులేక మనిషిలేడు
మంచి అరిగిపోయే మన మనులయందు
మంచి పెంచి మనుత పెంచవలయు"

అని చాటే పవిత్ర దంపతుల జీవన పరిణత నాలుగు పదిన్న దృశ్యకావ్యాల సంపూర్ణ సారాంశమే జగజ్జనని ప్రొడక్షన్స్ వారి "మంచిని పెంచాలి" చిత్రాంశం.

కష్టాల కొగిలింతలు నైతిక కలతలు చెందిన గ్రామీణ ప్రజలను కొల్లగొట్టే అలరంగ తరంగాల కోరలు తెగ నులిమి మరో మానవత్వమను లోకాన్ని సృష్టిద్దామనే తాపత్రయం ఒకటైతే, కాదును ఖండించి కర్తవ్యం వేరేది చేయు దర్శే నిర్వస్త్రం అనే జ్ఞానం మరొకటిగా అనుకుందును హాలాహాలంబా మింగివేసాటి ప్రజల ప్రతినుల్లో అమృతం నిలిపించిన కరుణారస హృదయుడు, కారణజన్ముడు ఒకరైతే సమాజ క్షేమం, శుద్ధం-అ సత్యాన్ని అర్థంచేసుకున్న వ్యక్తి అయ్యుండైనా, తనయుడైనా శిక్ష అనుభవించవలసిందే అనే అంశం పరిశీలి మరొకటి.

ఏ దాటున ఈ జాతికి ప్రగతి సిద్ధిస్తుందో ఏ మాటున యీ జగతికి ఓ ఆశాకిరణం కన్పిస్తుందో-ఆ దివ్యశక్తుల స్వరూపాలు మానవి. భవిష్యానికి తావులేని ఆ నవలోకం వైపు ఈ సమాజాన్ని నడిపించాలనే ఆశయాల రూపకల్పనే "మంచిని పెంచాలి" చిత్రం.

కథనారస కథావిధానమైన యీ చిత్రానికి మీయవంతమైన అనేక చిత్రాల రచయిత, "అల్లూరి సీతారామరాజు" ద్వారా, రచనలో ఉన్నత ప్రమాణాల పెంచుతున్న వ్యక్తి శ్రీ త్రిపురనేని మహారథి దర్శకత్వం ఒక ఆకర్షణకాగా, "పెళ్లికానుక" ద్వారా, నాటికి, నాటికి ఏనాటికి చెరగని ముద్రవేసిన శ్రీయుతులు ఏ. ఎమ్. రాజా సంగీతపారధ్యం మరో ఆకర్షణ. ఆతర్వాతలో విడుదల కానున్న యీ చిత్రంలో శ్రీధర్, తిక్కవరపు రావు, హరిబాబు, మనోరంజన్, కాంతారావు నిర్మాణం. కె. వి. చలం, "పటాపట్" జయలక్ష్మి, హేమాచౌదరి, సావిత్రి, ఛాయాదేవి, గిరిబాబాజీ మొదలగు వారు ముఖ్య పాత్రధారులు.

సంగీతం: ఏ.ఎం.రాజా. కెమెరా, వి. ఎస్. ఆర్. కృష్ణారావు. ఎడిటింగ్: కోటగిరి గోపాలరావు. కళ: కె. రామలింగేశ్వరరావు అసోసియేట్ డైరెక్టర్ చిట్టిబాబు. టి. కాంత్రీయుతులు కన్నాటి పీరయ్యచౌదరి పాలంరాజు వెంకటేశ్వర్లు నిర్మించనున్నారు. యీ చిత్రానికి రచన, దర్శకత్వం: శ్రీ త్రిపురనేని మహారథి.

'కొండూరు' పది రీళ్ళు పూర్తి

సి. రాజ్ ఇంటర్నేషనల్ వారి 'కొండూరు' మరాఠీ సినిమా ఆధారంగా నిర్మిస్తున్నచిత్రం శ్యాంబెనెగల్ దర్శకత్వాన తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి పది రీళ్ళు వరకూ పూర్తయింది.

నాజీర్, రావు గోపాలరావు, అనంత నాగ్‌కాక, సూరజ్ సిటులు గోపాల్, సులభాదేశ్‌పాండే, స్మితాపాటిల్, జయవాణి తమ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మహారాష్ట్ర, బెంగాల్, ఆంధ్రాలు చెందిన అర్టిస్టులు అనేకమంది ఈ చిత్రంలో ఉన్నారు.

ఇందులో నటిస్తున్న హీరో హిందీ చిత్రానికి మాటలు కూడా వ్రాశారు.

అదుద్ర రచన, వసంత్ దాటియా సంగీతం, గోవింద్ నిహలానీ ఛాయను నిర్వహిస్తున్నారు.

'కొండూరు' "వివిధ మన స్తత్వాలను ప్రతిబింబించేసే నా ప్రతమ చిత్రం"అని శ్యాం బెనెగల్ పత్రికా విలేకరులతో అన్నారు.

'పులిలకోసం' చిత్రంలో కాంచన

'చిల్లరకొట్టు చిట్టెమ్మ' షూటింగ్ పూర్తి

ఆంధ్ర ప్రజానీక హృదయాలలో శ్రీ దాసరి నారాయణరావుకి ఒక ప్రత్యేక స్థానం ఎప్పుడూ వుంటుంది. ఆయన దర్శకత్వం వహించే ప్రతిచిత్రంలో ఏదో ఒక ప్రత్యేకత వుంటుంది. ఆ ప్రత్యేకతలోని రహస్యమే ఆయనను అంతటి సంచలన దర్శకుణ్ణి చేసింది. శ్రీ దాసరిచిత్రాలన్నీ అతి తక్కువ కాలంలో నిర్మించబడ్డవి. అటువంటి తక్కువకాల వ్యవధిలోచిత్రాలన్ని నిర్మించే నిర్మాతలకే ఆయన దర్శకుడుగా వుంటారు. శ్రీ దాసరి అనుకున్నట్టు ఆయనతోసహకరించే నిర్మాతల చిత్రాలలో పనిచేసి పెడతారు.

దాసరి నారాయణరావుని సరిగ్గా అర్థం చేసుకున్న లక్ష్మీజ్యోతి ఫిల్మ్స్ సంస్థ నిర్మాత శ్రీ ఆర్. ఎస్. రాజు ఒక చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించి దానికి నారాయణరావుని దర్శకుడుగా నియమించనున్నారు.

నాటకరంగంలోను, ఆంధ్ర ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుని తమకు ప్రజాదరణ పొందిన 'చిల్లరకొట్టు చిట్టెమ్మ' నాటకాన్ని చలన చిత్రంగా లక్ష్మీజ్యోతి ఫిల్మ్స్ నిర్మిస్తున్నారు.

తూర్పుగోదావరిజిల్లాలో యానాంకు సమీపాన గల ఎదుర్లంక ప్రాంతంలో చిల్లరకొట్టు చిట్టెమ్మ షూటింగ్ ఏప్రిల్ 16న ప్రారంభమైంది. తారకరామ ఫిల్మ్స్ శ్రీ యం. సీతారామారావు కెమెరా స్విచ్ ఆన్ చేసి షూటింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 19 నుండి నిర్విరామంగా షూటింగ్ జరుపుకొని మే 5 నాటికి చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. చిత్రంలోని ఐదు పాటలు కూడా చిత్రీకరించారు. ఎదుర్లంక, యానం, కాకినాడ మున్నగు ప్రాంతాల్లో ఈ చిత్రనిర్మాణం జరిగింది. చిత్ర చిత్రీకరణకి తన నటనలో పరాకాష్ఠనందుకుంటున్న జయచిత్ర ఈ చిత్రంలో 'చిట్టెమ్మ'గా నటించారు ఈ చిత్రం ద్వారా ఆంధ్ర అభిమానులకు ఆమె మరింత చేరువ కాగలదు.

దత్తపుగా మురళీమోహన్ నటించిన ఈ తారేవన్ చిత్రంలో గోకిన రామారావు మాడా. కె. వి. చలం. చెస్టర్, జి. నిర్మల ఉషా చౌదరి మొదలగు వారితో బాటు కాకినాడకు చెందిన అప్పారావు. రామారావు రంగారావు కూడా నటించారు.

కథ, మాటలు: దాసం గోపాలకృష్ణ. సంగీతం; రమేశ్‌నాయుడు.ఛాయాగ్రహణం కె. యస్. మణి. కళ భాస్కరరాజు కూర్పు కృష్ణారావు. నిర్మాణ, నిర్వహణ సూర్యనారాయణరాజు ఎం.కాం నిర్వహించారు.

దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో శోభయమానంగా పూర్తయిన ఈ వర్ణచిత్రం త్వరలో విడుదల కాగలదు.

-నారాయణశర్మ

'బంగారక్క'లో కె. వి. చలం, శ్రీదేవి

నగరంలో మరో తెలుగు చిత్ర నిర్మాణానికి బాలచందర్ సన్నాహాలు

"తెలుగు చిత్రాలు దర్శకత్వం వహించడానికి వ్యవధిలేదు. ఎప్పుడు నిర్మాతలలో 'సారీ' అని అనవలసివస్తోంది" ప్రముఖ దర్శకుడు శ్రీ బాలచందర్ సారీ స్టూడియోలో అన్నారు.

"అంటులేనికథ సన్నాహకాలలో అర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డికి ఇచ్చినమాట ప్రకారం ఒక తమిళ చిత్రానికి ఇక్కడి దర్శకత్వం వహిస్తున్నా"నని శ్రీ బాలచందర్ అన్నారు.

"సిరి సిరిమువ్వ అశిరమ" అనే ఈ తమిళ చిత్రానికి నిర్మాత పి అల్. గోవిందరాజ్, తెలుగు సలుపులో తానినిమాను 14 రీళ్ళలో స్వాత్రిచేయాలని అనుకుంటున్నానని అన్నారు.

చిత్రం మొదటి షెడ్యూల్ తేదీ నెల 24 వరకు వుంటుంది. రెండవ షెడ్యూల్ జూలై రెండవ వారంలో వుండవచ్చని అన్నారు.

కమలహాసన్, శరత్‌బాబు, సుమిత్ర కాక మరి నలుగురు కొత్త నటులు మాత్రమే ఇందులో ముఖ్యభూమికలు దరిస్తున్నారు.

కమలహాసన్ హీరోగా అందాల్ పర్యర్స్ తరువాత ఒక తెలుగు చిత్రాన్ని ఇక్కడి త్వరలో ప్రారంభిస్తానని. హీరోయిన్ నిర్ణయం యింకా జరిగిలేదని శ్రీ బాలచందర్ అన్నారు.

తెలుగులో తొలి జంగిల్ వర్ణచిత్రం

అడవి కర్ణ ఎదుటే కన్ను తల్లిని గుండెకు రక్షి నడిపి దహనంచేసిన దుర్మార్గుడిని అంతమొందించడమే తన పగగా ప్రతిజ్ఞబూని పనివారు చంద్రు పేరి పిల్లవాడు యం లో పెరిగి పెద్ద వాడయ్యాడు. ఆ దుర్మార్గుడున్న అడవి ప్రాంతంలోకి చంద్రం ఫారెస్ట్ ఆఫీసర్‌గా అడుగుపెట్టాడు పెద్దపులిని చూపాడో యీ రాజాసిలోయలో మెరుపులా కనిపించిన ఓ పసికన్యను చూసి మోహించాడు. అడవి పిల్లలతో స్నేహం కలిపాడు. తను పగబూనిన దుర్మార్గుడి మీదకి ప్రయోగాలు మొదలెట్టాడు. తెలిసి చేసినా. తెలియక చేసినాతప్పు తప్పే! తను చేసిన పొరపాటు నేరానికి తగిన శిక్ష భరించుటకు సిద్ధపడక మానడు! దేవుడున్నాడు జాగ్రత్త అంటూ ఆ అడవిలోని గిరాజాలే ఆ దుర్మార్గుడికి తగిన శిక్షవిధిస్తూ అంతమొందించాయి. ఎన్నో చిత్ర విచిత్రసన్నివేశాలతో, పన్నుగుగాల పన్నాగాలతో ముడుపులై అడవి ప్రకృతి సౌందర్య వైభవాలతో చక్కని ప్లాట్ సెంటిమెంట్ కథాంశంతో ఉత్కంఠకలిగిస్తూ రూపొందించబడిన "దేవుడున్నాడు జాగ్రత్త"చిత్రం నడుపబడుతు సిద్ధంగా ఉన్నది.

నిర్మాత శ్రీ ఎం.కె. రాధా మురళీకృష్ణ మూవీస్ పతాకం క్రింద రమణీయంగా నిర్మించిన ఈచిత్రంలో చంద్రంగా రంగనాథ్, ఆతిథ్య పాత్రలలో ప్రభాకరరెడ్డి, కాంతారావు, మిక్కిలినేని, త్యాగరాజు, గిరిబాబు, నాగేష్, భీమరాజు, కె.కె. శర్మ నిత్తిబాబు, మాస్టర్ రాము, దేవిక, పి. ఆర్. వరలక్ష్మి, జయమాలిని, సుచిత్ర ముఖ్యనటులు నటించారు. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వం నిర్వహించిన ఈ తొలి తెలుగు జంగిల్ చిత్రానికి కెమెరా ఎస్. ఎస్. లాల్, సంగీతం రమేశ్‌నాయుడు, రచన అరుద్ర, పాటలు సినారాయణరెడ్డి కొసరాజు, అరుద్ర, కూర్పు వెంకటేశ్వరరావు కళ రంగారావు.

ఆయుర్వేదంలో స్వాస్థ్యరక్షణ

(II వ పేజీ తరువాయి

మిరియాలు, సైంధవలవణమార్జుమలను దానిపైన పూసి నిప్పులపై కాస్సేపు ఉడికించి దానిరసం పీల్చాలి. శాఖలలోను పప్పులలోను నిమ్మరసం పోసి తినాలి. వర్షాంతకాలమూ శీతారంభకాలమూ వికృత కాలం కనుక ఆసమయంలో భూమిపైన చెడ్డ నీరువిలిచి పుండడం చేత ఉదర వ్యాధులును, దోమల వెడద ఎక్కువయి మలేరియా మున్నగు జ్వరాలు వ్యాపించే ప్రమాదం వుంది. పడిశం, దగ్గు, విరేచనం, జంత విరేచనం మున్నగు వ్యాధులీకాలంలో వస్తాయి. కనుక దీనిలో ఆహార పానీయాదులను బాగా జాగ్రత్తగా ఉపయోగించాలి. కాస్త తక్కువతిని, ఆకలిలో వుండటం ఉచితం. పొదుపు శక్తిని చెడనీయరాదు. స్వస్థతను ఈ దినాలలో విశేషంగా పాటించాలి.

పై సప్త వృత్తాన్ని సక్రమంగా ఆచరిస్తే ఆరోగ్యంగా ఉండగలం. ఆరోగ్యమే మహాభాగ్యమని సదా రోగిగా వుంటే అక్షయనిధి కంటె ధన హీనుడుగా నున్న ఆరోగ్యవంతుడు ఎక్కువ పైనర్గిగనుకాల నమనవిస్తాడని తెలుసుకోవాలి.

మరొక ఛాన్స్

(III వ పేజీ తరువాయి)

నువ్వు బాగానిచేస్తున్నందుకు అక్కడికి పంపుతున్నామని పొగిడినట్లు అర్థాన్ని పెడితే కాలోజనసుకుంటాడు." విజయకుమార్ భార్యవైపుకోణంగా చూశాడు.

"అతనాకేలతో అశ్చర్యం గా ఉంటుంది. తీవ్రలాది జనంలో ఎవరి కెవరూ అయిన ఒక వ్యక్తిని ప్రత్యేకంగా చూచి అతడి కొకవిలువనిచ్చి అతడిలో ఉన్న మానసిక బలహీనతను గుర్తించి : అతడివంటి దూరంగా తొలగిపోతూన్న అతడి భవిష్యత్తు తమ మూలంగా అంధకారం కాకూడదని అతడికి ధాన్యమిచ్చి వారెందరున్నారు అప్రిన్స్‌పాల్-మన్నుపీఠంగ్రీ గాడు నిజంగా మహోన్నతులు"

అత శక్తుకు దిగ్గరగా ఇరిగి అతని భుజంమీద తలపెట్టింది. "లేదు అతాలి అలో మీరుకూడా ఉన్నారు. అనంతటినీ మీలాహృదయంతో అర్థంచేసుకుని అతడిపై తాలిపడే మీడుకూడా మహోన్నత వ్యక్తిత్వంగా పస్తారు. అతడి దార్యా పిల్లలు ఎప్పటికీ కష్ట సమయాలను అమేటూ తాతాలలోకి వస్తారు" అంటి నంతో పంగా.

[అయిపోయినది]

గ్రహస్థితి

[illegible] మేషంలో,
[illegible] గురులు వృషభంలో,
[illegible] కర్కాటకంలో,
[illegible] కన్యలో
[illegible], శుక్ర, కేతువులు
మీనంలో
[illegible] మీన, మేష,
వృశ్చిక, మకరంలో

వారఫలం

15-5-77 నుండి 21-5-77 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ, 1-9-1119/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1. లేక ఏప్రిల్ 15- మే 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారమంతా గ్రహ హెచ్చుగానే ఉంటుంది. నిర్వహించవలసిన బాధ్యతలు చాలా హెచ్చుగానే ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురవుతూనే ఉంటాయి. ఉద్యోగాలలో ఉన్నవారికి తమ పై అధికారుల మెప్పును పొందగలరైనా గ్రహమంతా పనిచేయవలసి యుంటుంది. చేతికి పరోక్షంగా డబ్బు అందుతు ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడం వల్ల కొంత ఇబ్బంది తప్పదు.

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి మృగశిర 1,2 లేక మే 1 జూన్ 14 మధ్య పుట్టిన వారికి)

[illegible] గురు వారాలు మీ గ్రహ అష్టమస్థానాన్ని ఏర్పాటు చేయగుగుతాయి. ఈ సమయంలో మాత్రమే మీరు తలపెట్టుకున్న పనులు కొన్నియైనా విజయవంతం కాగలుగుతాయి. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే ఇవ్వగలదు. ఆదాయానికి మించిన ఖర్చులు ఉండడంవల్ల కొద్దిగా ఇబ్బంది తప్పకపోవచ్చు. గ్రహయోగాలు గ్రహకరంగా ఉన్నా ఏ కోణంలో గ్రహమాలన్ని కలిగిస్తాయి.

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర పునర్వసు 1,2,3 లేక జూన్ 15-జూలై 14 మధ్య పుట్టిన వారికి)

[illegible] అన్నివేళల గ్రహయోగాలు కరంగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారంలో మీరు తలపెట్టుకున్న పనులు చాలావరకు విజయవంతం కాగలుగుతాయి. అయితే మీరు మీ ఆశయసిద్ధికై పరిశ్రమ చేయవలసి యుంటుంది. ఈ వారమంతా మీచేతికి పరోక్షంగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా ఏకోణంలోనైనా నిలువచేసుకొన గల్గుతారని చెప్పవచ్చు.

కర్కాటకం



(పునర్వసు 4. పుష్యమి ఆశ్లేష లేక జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి)

మీ ఆర్థిక పరిస్థితి తాలూ [illegible] మెరుగవ అవుతుంది. రావలసిన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. పిలలైన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. కుటుంబ వాతావరణం సుఖకరంగానే ఉంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ ప్రతిభను ప్రదర్శించి పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులుకుపస్తాయి.

సింహం

(మ. పుష్య. ఉత్తర 1 పూ అశ్విని 15-సెప్టెంబర్ 14 మధ్య పుట్టినవారికి)

తలపెట్టుకున్న ముఖ్యమైన పనులు బుధవారం నుండి నెరవేరే సూచనలున్నాయి. ఉన్నత స్థాయిగల వ్యక్తుల సహకారాలు లభించడం వల్ల మీరు కార్యక్రమాలను విజయవంతం చేసుకొనగల్గుతారు. అయితే మీ ఆశయ సిద్ధికై మీరు పరిశ్రమించి కృషి చేయడం మాత్రం తప్పనిసరి అవుతుంది. ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగు [illegible]

కన్య



(ఉత్తర 2, 3, 4 హస్త చిత్త 1,2 లేక సెప్టెంబర్ 15-అక్టోబర్ 14 మధ్య పుట్టిన వారికి)

మీకు [illegible] లేదనే చెప్పాల్సి ఉంటుంది. మీ మనస్సులో చిరాకుకలిగించే ఏవో సమస్యలు ఎప్పటి కప్పుడు ఎదురౌతూనే ఉంటాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారులవల్ల మాట రాకుండా చాలా జాగ్రత్తగా మేలగవలసి యుంటుంది. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలా హెచ్చుగా ఉన్నా ఏకోణంలోనైనా నిలువచేసుకొన గల్గుతారని చెప్పవచ్చు.

తులా

(చిత్త 3,4 స్వాతి. విశాఖ 2,3 లేక అక్టోబర్ 15-నవంబర్ 14 మధ్య పుట్టిన వారికి)

[illegible] మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణం కానవస్తుంది. ఈ సమయంలో మాత్రమే మీరు తలపెట్టుకున్న పనులు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి. ప్రయాణాలు చేసేప్పుడు మీ మాత్రమూ జాగ్రత్త వహించగలరు. అదాయంకన్న ఖర్చులు హెచ్చుగానే ఉండడంవల్ల కొంత ఇబ్బంది తప్పనిసరి అవుతుంది ఆరోగ్యం జాగ్రత్త.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ జ్యేష్ఠ లేక నవంబరు 15-డిసెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

మీ ఆర్థిక పరిస్థితి నిస్సారాలుగానే మీకు సంతృప్తిని ఇవ్వగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీకు అవసరమైన డబ్బు సకాలంలో మీ చేతికి అందడంవల్ల మీకు ఏ మాత్రమూ ఇబ్బంది కలుగదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పనుల నెమ్మదిగా అనంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. మీరి వారంలో తలపెట్టుకున్న పనులు కొన్ని అయినా విజయవంతం [illegible]

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 లేక నవంబరు 15-డిసెంబరు 14మధ్యపుట్టినవారికి)

గురుశుక్ర వారాలలో మీరు తలపెట్టుకున్న పనులు చాలా భాగ విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయం తప్పక లభిస్తుంది. అయితే మీ ఆశయ సిద్ధికై మీరు శ్రమించి పని చేయడం మాత్రం తప్పనిసరి అవుతుందని చెప్పవలసి యున్నది. ఓ ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4. శ్రవణం.ధనిష్ఠ 1,2 లేక జనవరి 14-పిబ్రవరి 14మధ్యపుట్టిన వారికి)

పని ఇబ్బంది ఉంటుంది. [illegible] శ్రమ హెచ్చుగానే ఉంటుంది. [illegible] తలపెట్టుకున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికై మీరు కష్టించి పనిచేస్తారు. ఉద్యోగాలలో ఉన్నవారు పనియందు చేయవలసిన లతలతో మెలగి పై వారి మెప్పును పొందగల్గుతారు. మీ పిల్లలకు సంబంధించిన కొన్ని పనులు మీకు కొంత అందోళన కలిగిస్తాయి. ప్రయాణాలు శ్రమ కలిగించినా జాగరంగానే ఉంటాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4. శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 లేక ఫిబ్రవరి 15-మార్చి 14 మధ్యపుట్టిన వారికి)

[illegible] మీ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని కొంత మందగా వారాల్లోనే ముగించివేయ ప్రయత్నించడం మంచిది. మిగతా దినాలు మీకు అంతగా అనుకూలించకపోవచ్చు. ఇంటా బయటా మీ బాధ్యతలు పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. వృత్తి వ్య